

ఆమనగల్లు : రెడ్డిపురం గ్రామంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి



యాచారం బాలగ్రామ్‌లో క్రిస్మస్ సంబురాలు చేసుకుంటున్న చిన్నారులు, క్రైస్తవులు

# క్రీస్తు బోధనలు అనుసరణీయం

- షాద్‌నగర్, కల్వకుర్తి ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, కసిరెడ్డి నారాయణరెడ్డి
- జిల్లా వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు
- అందంగా చర్చిల అలంకరణ



నందిగామ : ఫాతిమపూర్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

ఆమనగల్లు, డిసెంబర్ 25 : ఏసుక్రీస్తు చూపిన మార్గం అనుసరణీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మాడ్గుల మండలంలోని అన్ని గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇర్విన్ రెడ్డి పురం, కలకొండ రెడ్డిపురం, బ్రాహ్మణపల్లి గ్రామాల్లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే నారాయణ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం చర్చి పాస్టర్లు ఎమ్మెల్యేను సన్మానించారు. తదనంతరం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు, కేక్ కటింగ్, సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా ఆమనగల్లు పట్టణంలోని ఫిలదేల్ఫియా ఎంబి చర్చి లో పాస్టర్ జాన్‌రాజు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. బైబి ల్ అందజేశారు. కార్యక్రమంలో పంతూనాయక్, పురుషో త్తం, రాబర్ట్, సామేల్, నర్సింహ, సంజీవ, రాజు పాల్గొన్నారు.

**కరుణమయుడు ఏసు**

షాద్‌నగర్‌టౌన్ : సమస్త మానవాళిని బాధల నుంచి తప్పించేందుకు శిల్వను మోసిన కరుణమయుడు ఏసుప్రభువు అని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. షాద్‌నగర్‌లోని జియోన్ ఎంబీ చర్చి, ఫౌండేషన్ ఫర్ చిల్డ్రన్ నీడ్ సంస్థ ఆశ్రమంలో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డితో కలిసి పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు తెలిపారు. ఏసు చూపిన శాంతి మార్గంలో అందరూ నడవాలన్నారు కేక్‌ను కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

**నందిగామ:** కొత్తూరు మండలంలోని ఫాతిమపూర్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ క్రిస్మస్ వేడుకల్లో షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిలు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేసి, క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, క్రైస్తవ మత పెద్దలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కడ్తాల్ :** కడ్తాల్ యోహోవా నిస్సీ కృపా మందిరంలో సఫియా నవాబ్‌పాషా ఆధ్వర్యంలో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ప్రార్థనల అనంతరం పాస్టర్ కేక్‌ని కట్ చేశారు. పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు కృపా మందిరం వద్దకు వెళ్లి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, పాస్టర్లు డేవిడ్‌రాజు, సోఫియాబేగం, యోబు దినకర్, నాయకులు నర్సింహ, రామచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

**చేవెళ్ల రూరల్ :** అంతారం, ఖానాపూర్, ఆలూర్, మల్కాపూర్ తదితర గ్రామాల్లోని ప్రార్థన మందిరాల్లో ఉదయం నుంచే భారీగా క్రైస్తవులు తరలివచ్చి ప్రార్థనలు చేశారు. దామరగిద్ద గ్రామంలోని చర్చిలో చిన్నారుల నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.



చేవెళ్లరూరల్: దామరగిద్ద గ్రామంలోని నూతన అపోస్తులిక సంఘం చర్చిలో క్రైస్తవుల ప్రార్థనలు

**పెద్దఅంబర్‌పేట :** మున్సిపాలిటీలోని పలు చర్చిల్లో క్రిస్మస్ వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. పెద్దఅంబర్‌పేట 5వ వార్డులోని చర్చిలో పాస్టర్ నూక బత్తిని హేమా రవికుమార్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు చేశారు. ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించిన కేక్ కట్‌చేశారు. వేడుకల్లో వివిధ పార్టీల నాయకులు జగన్, బొర్ర సురేశ్, ప్రహ్లాద్ పాల్గొన్నారు.

**శంకర్‌పల్లి :** మున్సిపాలిటీ, మండల పరిధిలోని చర్చిలను విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరణ చేశారు. ఉదయం నుంచి భక్తి శ్రద్ధలతో చర్చిలలో ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో సంజిత్‌కుమార్, చర్చి పాస్టర్లు పాల్గొన్నారు.

**చేవెళ్లటౌన్ :** క్రిస్మస్ సందర్భంగా క్రైస్తవులు కొత్త దుస్తులు ధరించి, ఉదయం నుంచే చర్చిలకు వెళ్లి ప్రార్థనలు చేశారు. చర్చిల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, క్రైస్తవులు పాల్గొన్నారు.

**మంచాల :** మంచాల ఎంబీ చర్చిలో క్రిస్మస్ సందర్భంగా కేక్ కట్‌చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు విష్ణువర్ధన్‌రెడ్డి, జగన్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, అశ్వల బాల్‌రాజ్, అండెం శశిధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, చర్చి పాస్టర్ సుధీర్, పాస్టర్ అమ్మ సంఘం సభ్యులు దేవదాస్, యాదమ్మ, కీర్తన భార్గవి, సంతోష్ పాల్గొన్నారు.

**షాబాద్ :** షాబాద్ మండలంలో క్రిస్మస్ పండుగను క్రైస్తవులు ఘనంగా జరుపుకొన్నారు. ఏసుక్రీస్తు పుట్టిన రోజును క్రైస్తవ సోదరులు భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లో అందంగా ముస్తాబైన చర్చిల్లో అందరూ కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. షాబాద్ హోలీస్పిరిట్, పాఠశాలలో, మరియాపురం ఆరోగ్య మాత చర్చిలో, షాబాద్ చర్చిలో గ్రామస్తులంతా ఉదయం నుంచే ప్రార్థనలు నిర్వహించారు.

**తుర్కయంజాల్ :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడ బాలఏసు పుణ్యక్షేత్రంలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

**యాచారం :** మేడిపల్లి, మల్కీజ్‌గూడ, యాచారం, గున్‌గల్, తులేఖుర్దు, నజ్దిక్‌సింగారం, నందివనపర్తి, చింతపట్ల, తక్కళ్లపల్లి తండా, తాడిపర్తి, కుర్మిద్ద తదితర గ్రామాల్లో పాస్ట ర్లు, మత పెద్దలు చర్చిల్లో బైబిల్‌ను బోధించారు. తక్కళ్లపల్లితండా సమీపంలోని బాలగ్రామ్ చర్చిలో అనాథ పిల్లలు క్రిస్మస్‌ను నిర్వహించారు. శాంతాతాత వేషధారుడు చిన్నారులను ఎంతగానో అలరించాడు. ఏసు క్రీస్తును స్మరిస్తూ ప్రత్యేక గీతాలను ఆలపించారు. కొవ్వొత్తులను ప్రదర్శిస్తూ ర్యాలీలు నిర్వహించారు. నందవనపర్తిలో క్రైస్తవులు ప్రజాప్రతినిధులు, నాయకులను సన్మనించారు.



అబ్దుల్లాపూర్‌మెట్ : అనాజ్‌పూర్ గ్రేస్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు

## పనులు ప్రారంభం.. వివాదంతో వాయిదా



తుర్కయంజాల్, డిసెంబర్ 25 : మున్సిపాలిటీ సాగర్ రహదారి ఇజాపూర్ నుంచి తొర్రూర్‌కు వెళ్లే ఆర్అండ్‌బీ రోడ్డులో నిలిచిన పనులను సోమవారం అధికారులు తిరిగి చేపడుతుండగా అడ్డుకున్నారు. రోడ్డు పనులు ఇంజాపూర్‌కు చెందిన బొక్క గోపాల్‌రెడ్డి వ్యవసాయ భూమి వద్ద కొద్ది సంవత్సరాలుగా నిలిచిపోయాయి. తన వ్యవసాయ భూమి నుండి కాకుండా గ్రామనక్ష బాట నుంచి రోడ్డు పనులను చేపట్టాలని గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు అధికారులను కోరారు. దీంతో అధికారులు సర్వే నిర్వహించి గ్రామనక్ష బాటను గుర్తించి రోడ్డు పనులను తిరిగి చేపడుతుండగా ఇంజాపూర్‌కు చెందిన మరో కుటుంబం నక్షబాట తమ వ్యవసాయ భూమిలో లేదని, అందువల్ల తమ భూమిలోంచి వేయకుండా పనులను అడ్డగించారు. దీంతో అధికారులు పోలీసుల సహకారంతో నక్షబాటతో పాటుగా బొక్క గోపాల్‌రెడ్డికి చెందిన వ్యవసాయ భూమి నుంచి 20 ఫీట్ల రోడ్డును వేయాలని నిర్ణయించారు. అధికారులు రోడ్డు పనులను చేపడుతుండగా మొదట నక్షబాట నుంచి పనులను మొదలుపెట్టాలని బొక్క గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు డిమాండ్ చేయగా.. మరో కుటుంబం గోపాల్‌రెడ్డి వ్యవసాయ భూమి నుంచి పనులను చేపట్టాలని డిమాండ్ చేశారు. దీంతో చేసేది ఏమీలేక అధికారులు రోడ్డు పనులను నిలిపివేశారు. నక్షబాటను సర్వే చేసి డిమార్కింగ్ చేసిన వెంటనే ఎలాంటి వివాదాలు లేకుండా రోడ్డు పనులను ప్రారంభిస్తామని ఆర్అండ్‌బీ ఈఈ శ్రవణ్ ప్రకాశ్ తెలిపారు.

## కుమ్మరిగూడలో ఘనంగా అయ్యప్పపడిపూజ



షాబాద్, డిసెంబర్ 25: కుమ్మరిగూడ గ్రామంలోని హనుమాన్ దేవాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అయ్యప్పపడిపూజ కార్యక్రమంలో సోమవారం కిట్టు గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. అనంతరం మాల ధరించిన అయ్యప్పస్వాములకు ఇరుముడులు కట్టారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అయ్యప్పస్వాములు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. స్వాములకు గ్రామ సర్పంచ్ పోనమోని కేతన , కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పడి వెలిగించే కార్యక్రమాన్ని వేలం నిర్వహించగా అదే గ్రామానికి చెందిన గుడిసె రంగయ్య వేలం పాడి రూ.1.50లక్షలకు పడిని వెలిగించారు.

**కుమ్మెరలో ..**

చేవెళ్ల రూరల్ : చేవెళ్ల మండల పరిధిలోని కుమ్మెర గ్రామం అయ్యప్ప నామస్మరణలతో మార్మోగింది. సోమవారం గ్రామంలో గురుస్వామి ఉమా శంకర్ రెడ్డి నిర్వహణలో ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో అయ్యప్ప మహాపడి పూజా కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు,
వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు
మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962